లక్ష్యం దిశగా పన్ను వసూలు

- టార్గెట్ రూ.2.09కోట్లు
- ఇప్పటి వరకు వసూలైంది రూ.1.45 కోట్లు

మోర్తాడ్: భీమ్‌గల్ మున్సిపల్‌లో ఆస్తి పన్ను వసూళ్లను వంద శాతం పూర్తి చేయాలనే లక్ష్యంగా సిబ్బంది స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరం ముగిసిపోవడానికి మరో మూడు రోజులే గడువు ఉండగా ఆస్తి పన్ను బకాయిలలో మిగిలిపోయిన 30 శాతాన్ని వసూలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఆదివారం, ఉగాది, రంజాన్ సెలవు దినాలైనా వంద శాతం వసూళ్లే లక్ష్యంగా ఈ రోజుల్లో కూడా పని చేయాలని సిబ్బందిని కమిషనర్ గోపు గంగాధర్ ఆదేశించారు. మున్సిపల్‌లో ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2.09 కోట్ల ఆస్తి పన్ను వసూలు కావాల్సి ఉంది. ఈ రోజు వరకూ రూ.1.45 కోట్లు వసూలయ్యాయి. ఇంకా రూ.64లక్షల బకాయిలు వసూలు కావాల్సి ఉంది. గడువులోగా ఆస్తి పన్ను చెల్లించేవారికి 90 శాతం వడ్డీ రాయితీని ప్రకటించారు. వడ్డీ రాయితీ ప్రకటించడంతో శుక్రవారం రోజున ఓ ఫంక్షన్ హాల్ యజమాని రూ.4.78లక్షలు, ప్రైవేటు పాఠశాల యాజమాన్యం రూ.56వేల ఆస్తి పన్నులను చెల్లించింది. వంద శాతం ఆస్తి పన్నులను వసూలు చేయడం వల్ల మున్సిపల్‌ను ఆర్థికంగా బలోపేతం చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. వడ్డీ రాయితీ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి విస్తృతమైన ప్రచారం నిర్వహిస్తున్నారు.


భీమ్‌గల్‌లో ఆస్తి పన్నులను వసూలు చేస్తున్న కమిషనర్, సిబ్బంది

ప్రజలు సహకరించాలి

ప్రజలు ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలి. నిధులు ఉంటే మౌలిక సదుపాయాలను కల్పించడం, సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం ఉంటుంది. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఆస్తి పన్ను బకాయిలను చెల్లించాలి.

– గోపు గంగాధర్, మున్సిపల్ కమిషనర్

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే, ఆగ్రో చైర్మన్


రుద్రూర్ ఇఫ్తార్ విందులో కాసుల బాలరాజు


కోటగిరి ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పోచారం

రుద్రూర్/కోటగిరి: రుద్రూర్, కోటగిరి మండల కేంద్రాల్లో శుక్రవారం అధికారికంగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కోటగిరిలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రుద్రూర్‌లో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల రాజు హాజరయ్యారు. ముస్లిములకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్లు గంగాధర్, తారాబాయి, తోట అరుణ్ కుమార్, సు భాని, నరోజీ గంగారాం, పత్తి రాము, ఎజాజ్‌ఖాన్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా ఎరువులు



వేల్పూర్: వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడ సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచుతున్నట్లు సొసైటి చైర్మన్ లింబారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన నిర్వహించిన సొసైటీ మహాజనసభలో మాట్లాడారు. సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులకు యూరియా, కాంప్లెక్స్ ఎరువులు కొరత లేకుండా సరఫరా చేశామన్నారు. సమావేశంలో వేల్పూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, డైరెక్టర్లు, రైతులు, సొసైటి సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ మత ఘర్షణలను సృష్టిస్తోంది


సమావేశంలో మాట్లాడుతున్న రాంచందర్

మోర్తాడ్: కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కన పెట్టి మత ఘర్షణలను సృష్టిస్తోందని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర సెక్రటేరియెట్ సభ్యుడు కేజీ రాంచందర్ అన్నారు. శుక్రవారం భీమ్‌గల్ మండలం గంగరాయి గ్రామంలో పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. దేశం ఎంతో ప్రమాదకరమైన పరిస్థితిలో ఉందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోతున్నా వాటిని అదుపు చేయకుండా మత ఘర్షణలకే ప్రాధాన్యం ఇవ్వడం సిగ్గుచేటన్నారు. ప్రజల సమస్యలపై ప్రజాపోరాటం నిర్మించడానికి తమ పార్టీ కృషి చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర సెక్రటరేయట్ సభ్యురాలు రమ అన్నారు. సమావేశానికి పార్టీ జిల్లా నాయకుడు దేవారాం అధ్యక్షత వహించారు. అనతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, రామకృష్ణ, ముత్తెన్న, సురేశ్, రమేశ్, కిషన్, రాజేశ్వర్, పరమేశ్, నరేందర్, అనిల్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

అపార్ ఐడీ నమోదు వంద శాతం పూర్తి చేయాలి


మాట్లాడుతున్న ఎంఈవో

బోధన్: ప్రతి విద్యార్థికి సంబంధించి అపార్ ఐడీ నమోదును ఈ నెలాఖరు వరకు వంద శాతం పూర్తి చేయాల ని బోధన్ ఎంఈవో నాగయ్య ఆదేశించారు. శుక్రవారం ప ట్టణ కేంద్రంలోని డివిజనల్ ఉప విద్యాశాఖ కార్యాలయంలో బోధన్ అర్బన్, రూరల్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల హెచ్‌ఎంలు, కరస్పాండెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఎంఈవో మాట్లాడారు. అపార్ ఐడీ నమోదు ప్రాముఖ్యతను వివరించారు. ఏప్రిల్ 9న నిర్వహించనున్న సమ్మెటీవ్ అసెస్మెంట్ ప్రశ్నపత్రాలను మండల విద్యావనరుల కేంద్రం నుంచి తీసుకెళ్లాలని సూచించారు. సీఆర్పీలు విజయ్, యూసుఫ్ బాబు, విజయ రేఖ, శివనాండ్ పాల్గొన్నారు.

ఎరువుల పంపిణీలో పక్షపాతం


రుద్రూర్‌లో మాట్లాడుతున్న చైర్మన్ సంజీవరెడ్డి

రుద్రూర్: ఎరువుల పంపిణీలో విండో సిబ్బంది పక్షపాత వైఖరి అవలంభిస్తున్నారని రుద్రూర్ సహకార సంఘం రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రుద్రూర్ వ్యవసాయ సహకార సంఘం మహాజన సభను విండో అధ్యక్షుడు బద్దం సంజీవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఎరువులు ఇవ్వడంలో పెద్ద రైతులకు ప్రాధాన్యం ఇచ్చి చిన్న రైతులను విస్మరించారని ఆరోపించారు. ఈ సీజన్‌లోనైనా ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలను త్వరగా ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. సభలో వైస్ చైర్మన్ శంకర్, డైరెక్టర్ అశోక్, ఏముల గజేందర్, గుర్ల గోపి, సుభాని తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

వేల్పూర్: వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానిక సబ్‌స్టేషన్ కమిటీ సభ్యులు శుక్రవారం ఆర్మూర్ ఎన్పీడీసీఎల్ డీఈ రాజేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. వీరితో పాటు భీమ్‌గల్ ఏడీఈ, వేల్పూర్ ఏఈకి విన్నవించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రవీందర్‌యాదవ్, రాజేందర్, కొట్టాల శ్రీనివాస్, బొంకూర్ వేణు, చిన్నభోజన్న, గోలిసాగర్, హన్మంతు పాల్గొన్నారు.

పాస్టర్ మృతిపై విచారణ చేపట్టాలి

ఆర్మూర్‌టౌన్: పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతిపై సీబీఐ విచారణ చేపట్టాలని అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు శుక్రవారం ఆర్డీవో రాజాగౌడ్, తహసీల్దార్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. అనంతరం అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ.. బిహార్‌లోని మహాబోధి బుద్ధ మహావిహార్ బుద్ధిస్టులకే చెందాలని డిమాండ్ చేశారు. ఇత్వార్పేట్ లింగన్న, మార్ల ప్రభాకర్, రాజు, జాదవ్ పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలి


మాట్లాడుతున్న చైర్మన్ శైలేష్‌కుమార్

నవీపేట: రైతులకు రుణమాఫీని వర్తింపజేయాలని నాగేపూర్ సొసైటీ పాలకవర్గం, రైతులు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. సొసైటీ చైర్మన్ శైలేష్‌కుమార్ దేశ్‌ముఖ్ అధ్యక్షతన నిర్వహించిన మహాజన సభలో పలు తీర్మానలు చేశారు. పదెకరాల లోపు రైతులకు రైతు భరోసా వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సాయిలు, శ్రీనివాస్‌రావ్, ధర్మాజి, సీఈఓ రమేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


రెంజర్లలో సభ నిర్వహిస్తున్న చైర్మన్, సీఈవో

రెంజర్లలో..

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల సహకార సంఘంలో చైర్మన్ కోమటి శెట్టి గంగాధర్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మరో ఆరు నెలల పాటు ప్రస్తుత పాలకవర్గ పదవి కాలన్ని పొడిగించిందన్నారు. సమావేశంలో డైరెక్టర్లు, సీఈవో గంగాధర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంలో హాసాకొత్తూర్‌కు తృతీయ బహుమతి


కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న సంఘం ప్రతినిధి రాజన్న

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్‌లోని వేములవాడ రాజన్న ఫార్మర్ ప్రొడ్యూసర్స్ కంపెనీకి ప్రకృతి వ్యవసాయంలో తృతీయ బహుమతి లభించింది. వరంగల్‌లో ఈనెల 25, 26, 27 తేదీల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల మేళాలో వేములవాడ రాజన్న ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ(రైతు ఉత్పత్తిదారుల సంఘం) పాల్గొని ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను ప్రదర్శించారు. ప్రదర్శించిన పంటల్లో నవారా రైస్‌కు గాను తృతీయ బహుమతికి ఎంపికైంది. వరంగల్ కలెక్టర్ సత్యశారద చేతుల మీదుగా రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధి తెడ్డు రాజన్న బహుమతి అందుకున్నారు. నవారా రైస్‌లో అధిక పోషకాలు ఉండడంతో పాటు, డయాబెటీస్ వ్యాధి తగ్గించడానికి పని చేస్తుందని రాజన్న తెలిపారు.

ఇంటి నంబర్‌పై అభ్యంతరం


మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించిన కాలనీవాసులు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్నుల వసూలు శరవేగంగా సాగుతోంది. ఇందులో భాగంగా నిజాంసాగర్ కెనాల్ కట్టపై నివాసం ఉంటున్న వారికి మున్సిపల్ అధికారులు ఆస్తి పన్నులు చెల్లించాలని, లేకపోతే నీటి కనెక్షన్ కట్ చేస్తామని హెచ్చరించారు. దీంతో నిరసనగా కెనాల్ కట్ట కాలనీవాసులు శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. తమ ఇంటి నెంబర్ రాజారాంనగర్ పేరుతో ఉండకుండా, వ్యక్తిగత పేరుతో ఉండాలని డిమాండ్ చేశారు. తమ పేరు మీద డోర్ నంబర్ ఉంటేనే ఆస్తిపన్నులు చెల్లిస్తామని భీష్మించారు. విషయం తెలుసుకున్న కమిషనర్ రాజు వచ్చి కాలనీవాసులతో మాట్లాడారు. ఇది ప్రభుత్వ భూమి కావడంతో యజమాని పేరును నమోదు చేయడం సాధ్యంకాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం నివాసం ఉంటున్న సుమారు 150 కుటుంబాలు రూ.15లక్షల వరకు ఆస్తిపన్నులు చెల్లించాల్సి ఉందని వాటిని చెల్లించాల్సిందేనని తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వం భూమిని ఖాళీ చేయాలని కోరినప్పుడు, ఖాళీ చేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు. కాగా కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్‌కు వ్యక్తిగత పేరుపై ఇంటి నంబర్లు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్‌కు చేరుకొని సముదాయించి కాలనీవాసులను పంపించారు.

అన్నిమతాల సంక్షేమానికి కృషి


ఇఫ్తార్ విందులో పాల్గొన్న మానాల మోహన్‌రెడ్డి

బాల్కొండ: అన్ని మతాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరఫున బాల్కొండలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటోందని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, వేల్పూర్ మార్కెట్‌కమిటీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నందిపేట్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న అధికారులు

నందిపేట్‌లో..

నందిపేట్: మండల కేంద్రంలో ముస్లిములకు ప్రభుత్వం తరఫున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, డీటీ వసంత్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, నాయకులు ఇసుబ్, జమీల్, హైమద్, కదిర్, అఫ్జల్, బైండ్ల ప్రశాంత్, పీరాజీ నాగరాజు, హరీశ్, లింగం, సుధాకర్ గౌడ్, డిష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి


ఖాందేశ్ సంగీత శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న సమాజ్ మహిళలు

పెర్కిట్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని క్షత్రియ ప్రాంతీయ సమాజ్ మహిళా మండలి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఖాందేశ్ సంగీత శ్రీనివాస్ అన్నారు. మామిడిపల్లిలో శుక్రవారం క్షత్రియ సమాజ్ మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ఖాందేశ్ సంగీత శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలకు కష్టపడే తత్వంతో పాటు జవాబుదారితనం ఉన్నందున ప్రముఖ కంపెనీలు ఉన్నత ఉద్యోగాలు ఇస్తూ గౌరవిస్తున్నాయన్నారు. అనంతరం క్షత్రియ సమాజ్ మహిళలు సంగీతను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సమాజ్ అధ్యక్షుడు ఖాందేశ్ సుదర్శన్, నంద కిశోర్, రాందాస్, వేణు, కిరణ్, సుజాత, కవిత, వాణి, ఇంద్ర, గౌతమి, శాంతి, లత, జ్యోతి, జయశ్రీ, రేఖ తదితరులు పాల్గొన్నారు.

లక్ష సంతకాల సేకరణ

బోధన్: దివ్యాంగులకు సంక్షేమ పథకాల్లో ఐదు శాతం కేటాయించాలనే ప్రధాన డిమాండ్‌తో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కమిటీ లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టింది. శుక్రవారం సాలూర మండలంలోని కుమ్మన్‌పల్లి, సాలంపాడ్ గ్రామాల్లో వేదిక జిల్లా కార్యదర్శి యేశాల గంగాధర్ ఆధ్వర్యంలో దివ్యాంగులు, పెన్షన్ లబ్ధిదారుల సంతకాలను సేకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంద రోజుల్లో దివ్యాంగులకు రూ. ఆరు వేలు, వృద్ధులకు రూ. నాలుగు వేల పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిందని వెంటనే వాటిని అమలు చేయాలన్నారు. ప్రతినిధులు గైని రాములు, రాంపటేల్, షేక్ నజీర్, ఎల్లయ్య, సాయిలు, ఉమేశ్, రాజు, సావిత్రి ,లక్ష్మి, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలపై విచారణ చేపట్టాలి

రుద్రూర్: కోటగిరి సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం బోనస్ డబ్బులు చెల్లింపులో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని శుక్రవారం కోటగిరి మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు. కోటగిరి ప్రధాన చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధాన్యం డబ్బులు చెల్లింపులో అవకతవకలు జరిగాయని వెంటనే విచారణ చేపట్టాలన్నారు. అనంతరం కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విఠల్ గౌడ్, నల్ల గంగాధర్, రాములు, శంకర్, హన్మాండ్లు, వీరేశం, రైతులు గంగాధర్, సాయిలు, రాములు, లక్ష్మణ్, శంకర్ పాల్గొన్నారు.

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 వీర ధీర శూరన్ పార్ట్-2(తెలుగు)-9.45, 1.05, 7.30, 10.50, కోర్ట్(తెలుగు)-4.25
- స్క్రీన్-2 మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-10.25, రాబిన్‌హుడ్(తెలుగు)-1.10, 4.20, 7.30,10.40
- స్క్రీన్-3 ఎల్-2 ఎంపురాన్-10.00, 4.20, 10.40, మ్యాడ్ స్క్వేర్-1.35, 7.55
- స్క్రీన్-4 రాబిన్‌హుడ్(తెలుగు)-10.00, కోర్ట్-1.10 మ్యాడ్ స్క్వేర్-4.15, 10.35



మాంసం ధరలు(రూ..)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	90,800	వెండి(కిలో)	1,04,000
22 క్యారెట్స్	83,805		

– నిజామాబాద్ బిజినెస్

క్లుప్తంగా

మొక్కలు ఎండిపోకుండా చూడాలి



మోర్తాడ్: వేసవిలో ఎండల తీవ్రత వల్ల మొక్కలు ఎండిపోకుండా చూడాలని భీమ్‌గల్ ఎంపీడీవో సంతోష్‌కుమార్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని కారెపల్లిలో నర్సరీలను, ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న కోళ్లఫారం షెడ్‌ను పరిశీలించారు. ఉపాధి కూలీలకు వేసవిలో చేతినిండా పని కల్పించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

వేతనాలు అందించాలి



బాల్కొండ: పెండింగ్ వేతనాలు అందించాలని కోరుతూ ముప్కాల్ మండలంలోని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవో నరేశ్ ఆనంద్, ఏపీవో శంకుంతలకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గత మూడు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. వేతనాలు అందించాలని కోరారు.

మొరం అక్రమాలపై స్పష్టత ఇవ్వాలి



ఆర్మూర్‌టౌన్: రంజాన్ సందర్భంగా రూ. 10 లక్షల మొరంతో రోడ్ల మరమ్మతుల పేరిట అక్రమాలు జరుగుతున్నాయని వాటిపై స్పష్టత ఇవ్వాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాన్ శీను, దొండి ప్రకాశ్, గుగులోత్ తిరుపతి నాయక్, ఖాందేశ్ ప్రశాంత్, బండ్లపల్లి నర్సారెడ్డి, ప్రసన్న గౌడ్, కొడియాల సుధాకర్, బాసెట్టి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘాల నాయకుల నిరసన

బోధన్: రైతాంగ సమస్యల పరిష్కారానికి శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న పంజాబ్, చండీగఢ్ రైతులపై పోలీసుల అణిచివేత చర్యలను ఆపివేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నాయకులు నిరసన తెలిపి అధికారికి వినతిపత్రం అందజేశారు. నాయకులు మల్లేశ్, పడాల శంకర్, సీతారాం, నారాయణ, శ్రీకాంత్, చంద్రకాంత్, గణపతి, హరిశంకర్, సయ్యద్ అజిత్ పాల్గొన్నారు.

దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వాలి

రుద్రూర్: రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యానికి బోనస్ ఇస్తున్నట్లు గానే దొడ్డు ధాన్యానికి బోనస్ ఇవ్వాలని పాతంగల్ రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పాతంగల్ తహసీల్ కార్యాలయంలో వారు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. బజరంగ్ హన్మాండ్లు, సూదం అశోక్, శంకర్, సురేశ్, గిరిధర్, రమేశ్, రాజు తదితరులు ఉన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి



మోర్తాడ్: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని భీమ్‌గల్ ఎంపీడీవో సంతోష్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని కారెపల్లి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు.

ఆర్మూర్ తైబజార్ @ రూ. 30 లక్షలు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజు అధ్యక్షతన శుక్రవారం తైబజార్ వేలం నిర్వహించారు. ఈ వేలంలో షఫీ అనే వ్యక్తి రూ. 30 లక్షలకు వేలంను దక్కించుకున్నాడు. కార్యక్రమంలో ఆర్‌వో ఉమ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు తరలి వెళ్లిన పెన్షనర్లు

బోధన్: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శుక్రవారం తలపెట్టిన ధర్నాకు జిల్లా కేంద్రం నుంచి ఈపీఎస్ పెన్షన్‌దారులు తరలి వెళ్లారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, వివిధ కార్పొరేషన్ల విశ్రాంత ఉద్యోగులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం నెలసరి పింఛన్ రూ. 9 వేలు, డీఏ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్తం

పశువైద్య శిబిరానికి విశేష స్పందన

కమ్మర్‌పల్లి: మండలంలోని నాగాపూర్‌లో శుక్రవారం కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రైతులు తమ పాడి పశువులను శిబిరానికి తీసుకురాగా వైద్యులు రాజశేఖర్‌రావు, వసంత్, గౌతమ్‌రాజ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహిస్తామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ నర్సయ్య తెలిపారు. వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సుంకెట రవి, మహిపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు సొసైటీ మహాజన సభ

మాక్లూర్: మండల కేంద్రంలో మాక్లూర్ వ్యవసాయ పరపతి సంఘం మహాజన సభను శనివారం నిర్వహించనున్నట్లు సంబంధిత అధికారులు శుక్రవారం తెలిపారు. పలు అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

కేజీబీవీ తనిఖీ

నందిపేట్: మండల కేంద్రంలోని కేజీబీవీని ఎంపీడీవో శ్రీనివాస్‌రావు శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంఈవో అవధూత గంగాధర్, హెచ్‌ఎం శాంతి కుమారి ఉన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

పెర్కిట్: ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు ఏఎంసీ డైరెక్టర్ అమృత్ రావు, నాయకులు గంగామోహన్, పుప్పాల రమేశ్, సృజన్ శుక్రవారం తెలిపారు. నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, అందుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయ బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

వేల్పూర్: వేల్పూర్ మండలం పడగల్‌లో ఈనెల 30 నుంచి వచ్చే నెల 7 వరకు నిర్వహించే రామాలయ బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను స్థానిక వీడీసీ సభ్యులు శుక్రవారం ఆవిష్కరించారు. ఉత్సవాలను భక్తులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్‌లో శుక్రవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి చలివేంద్రాన్ని అధికారులు ప్రారంభించారు. ప్రత్యేకాధికారి చంద్రశేఖర్, జీపీ కార్యదర్శి శ్రీనివాస్, వీడీసీ అధ్యక్షుడు ఆనంద్, ఉపాధ్యక్షుడు రాములు తదితరులు పాల్గొన్నారు.

ఒకే దేశం.. ఒకే ఎన్నికపై వర్క్ షాప్

రుద్రూర్: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఒకే దేశం.. ఒకే ఎన్నిక అంశంపై పార్టీ కార్యకర్తలతో వర్క్‌షాప్ నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షుడు అలపాటి హరికృష్ణ మాట్లాడుతూ.. ఒకే సారి దేశంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల కలిగే లాభాలను వివరించారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

వర్ని: వేసవికాలం ప్రారంభమైనందున గ్రామాల్లో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం మోస్రాలో నర్సరీని పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బోధన్ డీఎల్‌పీవో నాగరాజు, మోస్రా ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో వెంకటేశ్వర్లు, శ్రావణ్ కుమార్ ఉన్నారు.

అవయవదానం బిల్లు ఆమోదంపై హర్షం

బోధన్: అవయవదాతల అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో నిర్వహించేందుకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించడంపై తెలంగాణ రాష్ట్ర శరీర అవయవదాతల సంఘం అధ్యక్షురాలు కాట్రగడ్డ భారతి ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఆమె సంఘ ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. అఖిల భారత శరీరదాతల సంఘం వ్యవస్థాపకులు సీతా మహాలక్ష్మి నాయకత్వంలో తమ సంఘం ఆరు నెలల క్రితం నుంచి అవయవదానం బిల్లు ఆమోదం కోసం చేసిన కృషి ఫలించిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతినిధులు బాలగంగాధర్, మంజులావాణి పాల్గొన్నారు.

సౌండ్ సిస్టమ్ వితరణ

నవీపేట: మండలంలోని నాళేశ్వర్‌లో ఉన్న వివేకానంద గ్రంథాలయానికి బినోల సొసైటీ చైర్మన్ మగ్గారి హన్మాండ్లు సౌండ్ సిస్టమ్, మైక్ సెట్‌ను శుక్రవారం వితరణ చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్‌చార్జి శేఖర్, మహేశ్, రాజు, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.